# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,7 మార్చి 2025 — 8 పేజీలు


## పవన్ కళ్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు సమంజసం కాదు..కొత్తపల్లి



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారా యుడు ఖండించారు. గురువారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గడచిన ఎన్నికల్లో జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రాబల్యం కలిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కీలకంగా మారారన్నారు.అటువంటి వ్యక్తిని కార్పొరేటర్‌కి ఎక్కువ, ఎమ్మెల్యేకి తక్కువ అని మాజీ ముఖ్యమంత్రి జగన్ రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించటం అతనికి రాజకీయాలపై ఎంత అవగాహన ఉన్నదో అర్థమవుతుందన్నారు. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఈ ఎన్నికల్లో కనీసం 18 సీట్లు గెలుచుకుని ప్రతిపక్ష హోదా కూడా సంపాదించలేకపోయారన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి

- తరువాయి 2లో..

## చొదిమెళ్ళ వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం




- నలుగురు మృతి - 21 మందికి గాయాలు
- అగి ఉన్న లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు
- జిల్లా కలెక్టర్ పరామర్శ
- మంత్రులు పార్థసారథి,నాదెండ్ల,ఎంపి మహేష్ దిగ్భ్రాంతి







**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు అర్బన్ మండలం, చొదిమెళ్ళ గ్రామం నందు గురువారం తెల్లవారు జామున సుమారు 5:30 సమయంలో ఎన్‌హెచ్ 16 రోడ్ నందు రత్నాస్ హొటల్ దగ్గరలో విజయవాడ నుండి రాజమండ్రి వైపు సిమెంట్ లోడుతో వెళ్తున్న ఎపి 39 టిఎ1769 అను నెంబరు గల లారీ రోడ్ పై మరమత్తుల కోసం ఆగిపోగా వెనుక నుండి ఎన్ఎల్ 01బి 3092 అను నెంబర్ గల రమణ ప్రైవేటు ట్రావెల్స్ బస్ హైదరాబాద్ నుండి కాకినాడకు సుమారు 30 మంది ప్రయాణికులతో వస్తూ, పై తెలిపిన ఆగివున్న లారీని వెనుక నుండి అతి వేగంగా ఢీ కొంది. ఈ ఘటనలో మొత్తం నలుగురు మృతి చెందగా 21 మందికి గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కాగా లారీని అతి వేగంగా ఢీ కొని బస్ రెండు పల్టీలు కొట్టి రోడ్‌కి అడ్డంగా పడిపోగా, ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ప్రమాదస్థలంలోనే మరణించారు. అనంతరం డ్రైవర్ ఆసుపత్రిలో మరణించారు.

**- మృతుల వివరాలు -**బొందు భీమేశ్వరరావు, మట్టపర్తి భవానీ,జుత్తిగ భవానీ,మిగిలిన వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా, వారిలో డ్రైవర్ మధు ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణించారు. మిగిలిన 21 మందిలో మగవారు -12 మంది కాగా ముగ్గురు పిల్లలు, మహిళలు 9 మందికి స్వల్ప గాయములు కావడంవలన చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ వారు సి.ఆర్ నెం79/2025 ద్వారా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

**చికిత్సపొందుచున్నవారి వివరాలు -**కోలా సురేఖ (భర్త) రాజాబాబు,కోలా రాజాబాబు (తండ్రి) వెంకట రావు,కోలా లిఖిత (తండ్రి) రాజాబాబు ,వనమనీడిఆది లక్ష్మీ(భర్త) వేంకటేశ్వరరావు, మద్దాలకీర్తి (తండ్రి), శ్రీనివాసరావు, మాచర్ల సుజాత(భర్త) సూర్య రావు,మండపాక బాలాజీ,మండపాక శ్రీ దేవి,మండపాక హరిణి ,మండపాక శశి రేఖ,అర్నాలకంటి శ్రీలక్ష్మి,కోట వేణి,జి. మణికంఠ (క్లీనరు) ,పువ్వుల శ్యామ్‌కుమార్,శీలం ప్రకాష్,ఎమ్‌ప్రతాప్,పి.అక్కమ్మ,పి.హేమలత, గోణ జా విజయ కుమార్,రామిశెట్టి సోమ సత్యనారాయణ,టి.రవి కుమార్.

**- రోడ్డు ప్రమాదం పై మంత్రి పార్థసారథి దిగ్భ్రాంతి -**

ఏలూరు జిల్లా చొదిమెళ్ళ బ్రిడ్జి వద్ద జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి పార్థసారథి. ప్రమాద సంఘటనపై వివరాలను జిల్లాయంత్రాంగాన్ని అడిగి తెలుసుకున్న మంత్రి.క్షతగాత్రులకు మెరుగైన వైద్యసహాయం అందించా లని ఫోన్ ద్వారా ఆసుపత్రి అధికారులనుమంత్రి ఆదేశించారు.

**- జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ దిగ్భ్రాంతి -**

చొదిమెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం దుర్ఘటనపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల

- తరువాయి 2లో..

## జిల్లాలో ఎక్కడా సాగు, త్రాగునీటి సమస్య ఉండకూడదు





- తూడు తొలగింపు పనులు పరిశీలించిన కలెక్టర్
- పంప్ హౌస్ వద్ద మొక్కలు నాటిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో త్రాగునీరు, సాగు నీటికి ఎటువంటి సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. గురువారం దెందులూరు మార్కెట్ కమిటీ చెక్‌పోస్టు సమీపంలోని ఏలూరు నగరానికి సాగునీటి సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్యశాఖ, ఆర్ డబ్ల్యూఎస్, నగరపాలక సంస్థ అధికారులతో కలిసికలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలిం చారు. ఈసందర్భంగా

- తరువాయి 2లో..

## త్వరలోనే ఆకివీడు- దిగమర్రు

# బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారని మంత్రి శ్రీనివాసవర్మ వెల్లడి



**ఢిల్లీ/భీమవరం,మేజర్‌న్యూస్ :** త్వరలో ఆకివీడు-దిగమర్రు బైపాస్‌రోడ్డు నిర్మాణపనులు ప్రారంభమ వుతాయి అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర ఎన్డీయే మంత్రులు, ఎంపీలతో కలిసి కేంద్ర రోడ్డు, రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరినీ మర్యాదపూర్వకంగా ఢిల్లీలో కలవడం జరిగిందని,రాష్ట్రానికి సంబంధించిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణం గురించి చర్చించడ మైనది అన్నారు.అదే సందర్భంలో ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి వచ్చిన ఆకివీడు-దిగమర్రు (ఎన్‌హెచ్ - 165) బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తాను తీసుకువెళ్లడం జరిగిందని శ్రీనివాస వర్మ ఢిల్లీ

- తరువాయి 2లో..

# తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ రద్దు

- జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాలి
- అధికారులతో కూడిన కొత్త పరిపాలన కమిటీ ఏర్పాటు
- రెడ్ క్రాస్ సభ్యుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి
- జిల్లాలో రెడ్ క్రాస్ వాలంటీర్ల యాక్టివిటీ పెంచాలి
- కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖలోని కార్యనిర్వాహక కార్యకర్తలు మరియు మరికొందరు కమిటీ సభ్యుల రాజీనామా కారణంగా, తదనుగుణంగా, జిల్లా శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, తూర్పుగోదావరి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ యొక్క ప్రస్తుత నిర్వహణ కమిటీ మొత్తాన్ని రద్దు చెయ్యడం జరిగిందిని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొనడం జరిగింది. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కొత్తగా నియమించిన ప్రత్యేక అధికారి , జిల్లా శాఖ అధికారులు, క్రియాశీలక సభ్యురాలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా రానున్న రోజుల్లో చేపట్టవలసిన కార్యక్రమాలు నిర్వహించడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒక కార్యక్రమం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

జిల్లాలో బ్లడ్ బ్యాంక్ కోసం ప్రతిపాదన లు పంపాలని, ఇందుకు సంబంధించి అన్ని విధాలుగా జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా యూనిట్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించే క్రమంలో సభ్యుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ వాలంటీర్ల యాక్టివిటీ పెంచాలని, ప్రతి నెలా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టి అందులో ప్రజలలో రెడ్ క్రాస్ సొసైటీ పట్ల ఆసక్తిని కలిగించే విధంగా అడుగులు వేయాలని ఆదేశించారు. సరియైన అవగాహన కల్పించక పోవడం వల్ల మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. వాటిని అధిగమించే ప్రయత్నంలో భాగంగా సీపీఆర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

ఓల్డ్ ఏజ్ హోమ్, జిల్లాలో అధికారులతో కూడిన రెడ్ క్రాస్ నూతన కమిటీ ఎర్పాటు చేశామని పి ఐ పి స్పెషల్ కలెక్టర్ ఎస్ సరళా వందనం ప్రత్యేక అధికారి గా, డి ఆర్ డి ఎ పిడి ప్రత్యేక అధికారి సహాయకులు గా, రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరిచే బాధ్యతలు , కలక్టరేట్ పరిపాలన అధికారి ఆర్థిక సంబంధ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాలన్నారు.

తూర్పుగోదావరి జిల్లా క్రియాశీల రెడ్‌క్రాస్ సభ్యురాలు డాక్టర్ మహాలక్ష్మి సమన్వయ చేసుకునే బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ /రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక అధికారి ఎస్ సరళా వందనం, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామమూర్తి, డి ఆర్ డి ఏ పి డి ఎన్ వి ఎస్ మూర్తి, కలెక్టరేట్ ఏవో ఎండి అలీ, క్రియాశీలక సభ్యురాలు డాక్టర్ మహాలక్ష్మి, రెడ్ క్రాస్ యాక్టివిస్ పి రాంబాబు పి నాగ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం జయప్రదం చేయండి



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీదేవిపేట పాఠశాల ఆవరణలో ఆదివాసీ మహిళా ఉపాధ్యాయుల సమావేశాని గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మహిళ అధ్యక్షురాలు ఎస్.గంగాభవాని మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎటపాక మండలం కేంద్రంలో మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ మహిళా సిబ్బంది, రెవెన్యూ మహిళా సిబ్బంది, వెలుగు మహిళలు ప్రజా ప్రతినిధులు, మహిళామణులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్దం పుల్లమ్మ, పాయల తులసి, తుర్రం రజిని, శీలం విజయ కుమారి, గొంది రాధ, పోడియం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు సమంజసం కాదు..కొత్తపల్లి

మొదటిపేజి తరువాయి

ఇంత అవగాహన రాహిత్యముగా మాట్లాడటం దురదృష్టకర మన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర రాజకీయాలు, దేశ రాజకీయా లపై జగన్మోహన్ రెడ్డి అవగాహన పెంచుకోవాలని కొత్తపల్లి అన్నారు. ఈనెల 14 న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ప్రజలు పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుండి జనసేన, పవన్ కళ్యాణ్ అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సుబ్బారాయుడుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు,ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పై క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లాకలెక్టర్ పిప్రశాంతి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాలు జారీ చేస్తూ,
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈసారి మరింత విభిన్నంగా స్టేక్ హోల్డర్స్ శాఖల పరిశ్రమల, డిఆర్‌డివి, మెప్మా ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామిక వేత్తలతో విజయగాధలు, ఆర్ధిక చేకూర్పు కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, భద్రతా ప్రమాణాలు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం ఈ మొత్తం కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమన్వయం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజక వర్గ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకుని వెళ్లడం ముఖ్యం అన్నారు. ఈ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన, ఉత్తమ మహిళలను ఆయా వేడుకలు నిర్వహించే వేదిక లపై సన్మానించడం జరగాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవడం ముఖ్యం అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు. వేడుకలు నిర్వహించే వేదిక వద్ద స్టాల్స్, అవగాహన కల్పించే బ్యానర్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారుల , పారిశ్రామిక వేత్తల సన్మాన కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ కుమారి , పిడి డీఆర్డిఏ ఎన్విఎస్ మూర్తి , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చొదిమెళ్ళ వద్దఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజి తరువాయి

మనోహర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి అమలాపురం వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం చోదిమెళ్ల బ్రిడ్జి వద్ద లారీని ఢీకొన్న దుర్ఘటన అత్యంత విషాదకరమన్నారు. ఈ దుర్ఘటనపై మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిం చారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**-క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ –** బస్సు ప్రమా దంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఆరాతీశారు. వారితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్. మెరుగైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ వైద్యులను ఆదేశించిన కలెక్టర్.

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విచారం –**చొదిమెళ్ళ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తంచేశారు. ప్రమాద ఘటనపై అధికారులకు ఫోన్ చేసి ఆరా తీసిన ఎంపీ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని హైవే పెట్రోలింగ్, రవాణా శాఖ, పోలీస్ అధికారులకు ఎంపీ మహేష్ కుమార్ సూచించారు.

## త్వరలోనే ఆకివీడు - దిగమర్రు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు

మొదటిపేజి తరువాయి

నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా వాసులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నా బైపాస్ రోడ్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించవలసిందిగా తాను చేసిన విజ్ఞప్తికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించి వెంటనే అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయటానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## జిల్లాలో ఎక్కడా సాగు, త్రాగునీటి సమస్య ఉండకూడదు

మొదటిపేజి తరువాయి

దెందులూరు కాలిబాట వంతెన వద్ద ఏలూరు కాల్వలో తూడు తొలగింపు పనులను కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ కెనాల్స్ నుండి అనధికార సాగునీటి వినియోగం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చేపల చెరువులకు అక్రమంగా నీటి మళ్లింపు లేకుండా ఏలూరు కాలువకు సంబంధించి జిల్లా పరిధిలోని 30 కిలోమీటర్ల మేర ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, తహశీల్దార్లు కాలువ గట్ల వెంబడి క్షేత్రస్థాయిలో పర్యటించి నిఘాఉంచాలన్నారు.

పి.నాగార్జునరావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని, తిరిగిమార్చి 25 నుంచి ఏప్రిల్ 25వ తేదీ వరకు నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఏలూరు కాలువ మూడున్నర అడుగుల మేర ఉందని వివరించారు. జిల్లా కలెక్టర్ వారి సూచన మేరకు రైతాంగానికి, ఏలూరు నగరప్రజల అవసరమైన త్రాగునీటి అవసరాలకు నీరు విడుదల చేయడంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

అనంతరం వాటర్ పంప్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మొక్కలు నాటారు.కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా మత్స్యశాఖ జెడి నాగలింగాచార్యులు, ఇంజనీర్లు పి.సుబ్రహ్మణేశ్వరరావు, ఎస్. సుబ్రహ్మణ్యేశ్వర రావు, తహసీల్దార్లు సుమతి, రమాదేవి, పూర్ణ,శ్రీనివాస్, నీటిపారుదల సంఘాల చైర్మన్ వెలమటి రామచంద్రప్రసాద్, సాగునీటి సంఘాల అధ్యక్షులు నెరుసు వెంకటరమణ, మాజీ సర్పంచ్ లుకలాపు సత్యనారాయణ,సాగునీటి సంఘం సభ్యులు బోసి ఎఫ్రాయిమ్, స్థానిక రైతులు ఉన్నారు.

# 11న 'ఛలో విజయవాడ' జయప్రదం చేయండి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 11వ తేదీన ఏపి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఏపి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు పిలుపునిచ్చారు.స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు విలేకరుల సమావేశం జరిగింది.ఈ విలేకరుల సమావేశంలో పోరుమామిళ్ల సుబ్బారాయుడు మాట్లాడుతూ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ ఉద్యోగ,కార్మికుల వేతనాలచెల్లింపులు మున్సిపల్‌శాఖ నుండే చెల్లించాలని, ఉద్యోగులకు, కార్మికులకు సాంఘిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెరుగుదలపై గత సమ్మెలో నాటి ప్రభుత్వ ఒప్పందం తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కూటమి ప్రభుత్వం ఏపీ మున్సిపల్ వర్కర్ల సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూనపాముల విగ్నేష్,భజంత్రి శ్రీనివాస్ మాట్లాడారు. విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,కంకిపాటి బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు, సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఏపి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డికర్ల నాగబాబు,సహాయ కార్యదర్శి బొక్కా శ్రీనివాసరావు, ఒరత్ బాలు, యలగాల శివకుమార్, ప్రసాద్,కాకాని సుబ్బారావు, మాదుగుల జగదీష్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై పోలీసులకు ఫిర్యాదు



పాలకొల్లు,మేజరన్యూస్: భారతీయ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో పాలకొల్లు పోలీస్ స్టేషన్ నందు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆయనఅనుచిత వ్యాఖ్యలకు నిరసనగా,పోలీస్ స్టేషన్ టౌన్ ఎస్ఐ పృథ్వికి ఫిర్యాదు చేశారు. గత నెల 24న దువ్వాడ శ్రీనివాస్ మీడియా సమావేశం పెట్టి పవన్ కళ్యాణ్ పై అసత్య ఆరోపణలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నెలకు 50 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు అందుకనే పవన్ కళ్యాణ్ నోరు విప్పడం లేదని, 50 కోట్లకు అమ్ముడుపోయిన దిక్కుమాలిన పవన్ కళ్యాణ్ అని జనసైనికులు ఒక సైకోలని రకరకాల మాటలు అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ కాపుసేవా సమితి జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) , జాతీయ మహిళా అధ్యక్షురాలు వన్నెం రెడ్డి భవాని, పాలకొల్లు నియోజకవర్గం అధ్యక్షులు పినిశెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొమ్ముల దినేష్, ఉపాధ్యక్షులు నేదునూరి నరసింహారావు,పోడూరు మండల అధ్యక్షులు మానేపల్లి శ్రీధర్ ,ఎలమంచిలి మండలం అధ్యక్షులు కాసా గణపతి ,రాష్ట్ర క్రమశిక్షణకమిటీ కన్వీనర్ సుంకర గణేష్ పాల్గొన్నారు.

# సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి



**లింగపాలెం,మేజర్ న్యూస్:** మండల పరిధిలో తోచలక రాయుడుపాలెం,కొణిజర్ల గ్రామ పంచాయతీలను గురువారం మండల విస్తరణాధికారి జెఎం రత్న మోజెస్ సందర్శించారు. ఆయా పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణను పరిశీలించారు. తోచలక రాయుడు పాలెంలో సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరును,రికార్డులను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనుల గురించి తెలుసుకున్నారు. చెత్తను వేరువేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. విస్తరణాధికారి వెంట మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాసు,పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది






**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ ఈరోజు స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కాలేజి నందు మహిళా వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రదేశాలలో లైంగిక వేధింపుల వ్యతిరేక చట్టం పైన అవగాహన కల్పించారు. పనిచేస్తున్న ప్రదేశాల్లో కానీ విద్యను అభ్యసిస్తున్న ప్రదేశాల్లో కానీ మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని, ఆయా సంస్థల నందు మహిళా రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ సభ్యుల వివరాలను సంబంధిత కార్యాలయాల్లో ప్రదర్శించాలని తెలియజేశారు. పనిచేస్తున్న మహిళలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన ఆ కమిటీ ముందు ఫిర్యాదు చేయవచ్చని లేదా సంబంధిత జిల్లా కలెక్టర్ వద్దనైన ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అలాగే ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచాలని తెలియజేశారు. ఇటువంటి సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.ఎన్.వి మునేశ్వరరావు, న్యాయవాది కోనే సునీత, పారా లీగల్ వాలంటీర్ కె.ప్రభ కళాశాల ప్రిన్సిపల్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# తన కుమారుడి మృతికి పోలీసులే కారణం : తల్లి ఆరోపణ







ఏలూరు,మేజర్ న్యూస్ : తమ బిడ్డను పోలీసులే చంపేశా రంటూ కుటుంబ సభ్యులు ఆరో పించారు. ఏలూరులోని తంగె ళ్ళమూడిలో బంగారు యశ్వంత్ అనే యువకుడు అనుమా నాస్పద స్థితిలో మృతి చెందాడు. సిసిఎస్ పోలీసులు వల్లే తమ కుమారుడు మృతి చెందాడని ఆరోపిస్తూ జిల్లా ఆస్పత్రి వద్ద బంధువులు ఆందోళన నిర్వహించారు. ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో మృతుడు యశ్వంత్‌ను గత మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్న సిసిఎస్ పోలీసులు. కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి సిసిఎస్ పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని బాధిత బంధువులు ఆరోపించారు. పోలీసులు దాడి చేయడం వల్లే తన కుమారుడు మృతి చెందాడని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నందమూరి. గంగాధర రావు (44) కొల్లూవారిగూడెం గ్రామం టి.నర్సాపురం మండలం వ్యక్తి ఏలూరులోని కొత్త బస్టాండ్ వెనుక రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీ కొని మృతి చెందాడు. ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్ కేసు నమోదు స్థానికి ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృత దేహంను మృతుని రక్త బంధువులకు అప్పగించారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో పేకాట స్థావరం పైన పోలీసులు దాడి చేశారు. నగదు లేకుండా కాయిన్‌తో ఆట కొనసాగిస్తున్న పేకాట రాయుళ్ళ ఐదుగురు వ్యక్తులు, వారి వద్ద నుండి 1600 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన ధర్మాజీగూడెం పోలీసులు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఆడపిల్లలు కలిగిన మహిళా అధికారులచే మొక్కలు నాటించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. మొక్కలు నాటి పెంచడం వల్ల ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి పి. శారద, పౌర సరఫరాల సంస్థ డిఎం వి. శ్రీలక్ష్మి, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఎంహెచ్‌ఓ ఆర్. మాలిని, డిసిపివో డా.సూర్యచక్రవేణి, డ్వామా ఏపిడి శ్రీదేవి, ఐసిడిఎస్ విస్తరణ అధికారి మల్లిక తోపాటు కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, మత్స్యశాఖ జెడి నాగలింగాచార్యులు, వివిధ శాఖల్లోని మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు కోకో రైతుల మహాధర్నా






## – అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కిలో గింజలకు రూ.900 ధర ఇవ్వాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కోకో గింజలు కొనుగోలు సమస్యపై ఏలూరులో కోకో రైతులు కదం తొక్కారు. కోకో రైతుల చలో ఏలూరు కార్యక్రమం సందర్భంగా కోకో గింజలు,కోకో కాయలతో మహా ధర్నా నిర్వహించి, వినూత్న రీతిలో నిరసన వ్యక్తంచేశారు. కంపెనీలు సిండికేట్‌గా మారి కోకో రైతులకు ధర తగ్గించి వేసి నష్టం కలిగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కోకో రైతుల నినాదాలతో కలెక్టరేట్ ఆవరణం దద్దరిల్లింది. తమ ఆదుకోవాలంటూ కలెక్టరేట్ నుండి ఫైర్ స్టేషన్ మీదుగా ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్దకు చేరుకుని మహా ధర్నా కొనసాగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి వినతి పత్రం అందజేశారు.ముందుగా జరిగిన మహాధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో గింజలు కొనుగోలు కంపెనీలు సిండికేట్‌గా మారి కోకో రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నా ప్రభుత్వం,అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు బొల్లు రామకృష్ణ,ఎస్. గోపాలకృష్ణ,జె.కాశీ బాబు, ఎల్.గోపాలరావు, పి.అచ్యుతరామయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, విజయరాయి ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు ఎం.సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో కోకో గింజలకు రూ.1000 వరకు ధర వచ్చిందని,ఎన్నో ఏళ్ల నుండి కష్టపడుతున్న మనకు ఆధర రైతుకు రావడంతో ఎంతో సంతోషించామని చెప్పారు. అయితే ఆ సంతోషం ఎంతో కాలం లేదన్నారు.

**– సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ –**అనంతరం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు, కోకో రైతులు వినతి పత్రం అందజేశారు. కోకో రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులతో కొద్దిసేపు చర్చలు జరిపి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన శాఖ కమిషనర్, ప్రభుత్వం దృష్టికి కోకో రైతుల సమస్యలు తీసుకెళ్లానని హామీ ఇచ్చారు. కోకో గింజలు కొనుగోలు కంపెనీలతో వెంటనే సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె చెప్పారు.

ఏలూరు త్రీ టౌన్ సిఐ కోకో రైతులు పట్ల దురుసుగా వ్యవహరించారంటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం, కొబ్బరి రైతుల సంఘం నాయకులు గుది బండి రమేష్ రెడ్డి,కోనేరు సతీష్,నరసింహారావు,లోకేష్, బి. సుబ్బారావు,బొబ్బా రమేష్, వి.రాంబాబు, జి.శ్రీనివాస్,ఎం.నరేంద్ర,పి.కృష్ణ,రాంబాబు, వి.నాగరాజు, ఎం.శాంతరాజు,ఎం.సత్యనారాయణ,ఎన్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లాతో పాటు పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా తదితర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో కోకో రైతులు తరలివచ్చారు.

# పోటీ పరీక్షలకు ఇంగ్లీషు భాష సామర్థ్యం,సాంకేతికతపై శిక్షణ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలో ఆంగ్ల విభాగం వారు మార్చి 6వ తేదీన డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు పోటీ పరీక్షలకై ఇంగ్లీషు భాషా సామర్థ్యం,సాంకేతికత అనే అంశంపై వర్క్ షాప్‌ను నిర్వహించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థికి ఆంగ్ల భాషా ప్రావీణ్యంతో పాటు సాంకేతిక నైపుణ్యం కూడా అత్యావశ్యకం. రిసోర్స్ పర్సన్ , ఆంగ్ల భాష మాస్టర్ ట్రైనర్ కే తంబిబాబు,ముఖ్య వక్తగా పాల్గొన్నారు. విద్యార్థినులకు ఆంగ్ల భాష పై పట్టు సాధించడానికి లెటర్ రైటింగ్, ఈమెయిల్, సభా కార్యక్రమాలు,చర్చనీయాంశాలు, మెమోలు వంటి కార్యాలయ కార్యక్రమాలను అంతర్జాలంలో నిర్వహించడంపై శిక్షణనిచ్చారు. సుమారు 300 మంది డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ డి ఫాతిమారాణి,సోనియా ప్రియదర్శిని, మార్గరేట్ ,ఇతర అధ్యాపకులు నిర్వహించారు. నిర్వాహకులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్, క్రిస్టియ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్,పీజీ డైరెక్టర్స్ డాక్టర్ సిస్టర్ సుశీల,ఇతర అధ్యాపకులు అభినందించారు.

# నవోదయం 2.0 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




## – నాటుసారా నేరాల నిరోధానికి 14405 టోల్ ఫ్రీకి కాల్ చేయండి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ డిసి బి.శ్రీలతతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నవోదయం(నాటుసారా నిర్మూలన) పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహితంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా గొర్రెలు, ఆవులు పట్టించి ఇవ్వడం, దుకాణాలు,తదితర పనులతో ఉపాధిపొందేలా బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు సహకరించడం జరుగుతుందన్నారు. సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్దారు వద్ద రూ. లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని అని అన్నారు. నాటు సారా నేరాలకు 8 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ. 5 లక్షలు జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, జిల్లా మద్య నిషేధ అబార్కి అధికారి . ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, సిఐ లు రమేష్, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం నిలుపుదల చేయాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఒకటవ పట్టణం గజ్జలవారి చెరువు దగ్గర చేపల కాయకూరల మార్కెట్ వద్ద నిర్మించాలనుకుంటున్న సులబ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని దళిత నాయకులు నేతల రమేష్ బాబు తెలిపారు. స్థానిక చేపల మార్కెట్‌లో ఒక సులబ్ కాంప్లెక్స్ ఉన్నది మరొక సులభ్ కాంప్లెక్స్ గజ్జలవారి చెరువు దక్షిణపు వైపు ఉంది మార్కెట్ కు అత్యంత దగ్గరలో పెద్ద వంతెన ప్రక్కనే మరో సులభ్ కాంప్లెక్స్ ఉన్నది ఇన్ని సులభ్ కాంప్లెక్స్ లు మార్కెట్లో అందరికీ అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్ లో రాకపోకలు సాగించడానికి వాహనాలు నిలుపు కోవడానికి అందరికీ ఉపయోగపడే స్థలంలో మరో సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని, నగరపాలక సంస్థ నిర్ణయించడం కాంట్రాక్టర్‌కు మేలు చేయడానికే గాని ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదు కావున సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలనే నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని కోరారు.

## తెలుగు రైతు నేత ఎంకులుని పరామర్శించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**విజయవాడ/చింతల పూడి, మేజర్‌న్యూస్ :** విజయవాడలో మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శివాపురంకు చెందిన ఏలూరు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వ రావు (ఎంకులు)ని హాస్పిటల్‌కు వెళ్లి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఎంఎల్ఏ ఆకాంక్షించారు. శాసన సభ్యుల వారితో పాటు ఎంకుల అబ్బాయి డా.గుత్తా లోకేష్ కూడా ఉన్నారు.

# సిపిఐ సభ్యురాలు పార్వతమ్మ మృతికి సంతాపం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సిపిఐ సభ్యురాలు బొమ్మి పార్వతమ్మ (84) మృతికి సిపిఐ నాయకులు తీవ్ర సంతాపం తెలిపారు. స్థానిక ఆర్‌ఆర్ పేటలో తమ స్వగృహంలో అనారోగ్యంతో పార్వతమ్మ గురువారం మృతి చెందారు. ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు. పార్వతమ్మ మృతదేహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్,జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఉప్పులూరు హేమశంకర్, పుప్పాల కన్నబాబు,నాయకులు కడుపు కన్నయ్య, రెడ్డి శ్రీనివాస్ డాంగే, చింతల సూర్యనారాయణ, భజంత్రీ శ్రీనివాసరావు, రెడ్డి నాగేశ్వరరావు తదితరులు సందర్శించి మృతదేహంపై పుష్ప మాలలు వుంచి నివాళులర్పించారు. పార్వతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. 1962లో జరిగిన మూడవ సార్వత్రిక ఎన్నికలలో సిపిఐ తరుపున ఏలూరు పార్లమెంట్‌కి వీరమాచినేని విమలాదేవి ఏలూరు అసెంబ్లీకి అత్తులూరి సర్వేశ్వరరావు విజయానికి పార్వతమ్మ విస్తృత ప్రచారం నిర్వహించారని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. పార్వతమ్మతో పాటు ఆనాడు బొచ్చా నారాయణమ్మ,చింతల నారాయణమ్మ మడక ఆండాలమ్మ తదితర మహిళా సమాఖ్య నాయకులు విస్తృత ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు.

## హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సుల్లోఉచిత శిక్షణ

**ఏలూరు,మేజర్ న్యూస్ :**జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి.యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్స్ క్రింద హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు.ఈ నెల 15 చివరి తేది వివరాలకు 9493482414 నెంబర్ ను సంప్రదించ వచ్చున్నారు.

# రాజీయే రాజ మార్గం - 8న జాతీయ లోక్ అదాలత్

## – జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.సునీల్ కుమార్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 8వ తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి),ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. సునీల్ కుమార్ చెప్పారు. స్థానిక జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటుపై గురువారం పాత్రికేయుల సమావేశంలో తెలియజేసారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రాజీ కాదగిన కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే రాజ మార్గమన్నారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ కోసం జిల్లా కోర్టులో 6 బెంచ్ లు ఏర్పాటుచేయటమైనదని, జిల్లాలోని అన్ని కోర్ట్ లలో కూడా 26 లోక్ అదాలత్ బెంచ్ లు ఏర్పాటుచేసి కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో పరిశీలన కోసం 4453 కేసులను గుర్తించడం జరిగిందని, వీటిలో 1815 క్రిమినల్ కేసులు, 2341 సివిల్ కేసులు, 297 ఎంవిఓపి కేసులు ఉన్నాయని, వీటిలో 3875 కేసులకు సంబంధించి నోటీసీలు కూడా జారీ చేశామన్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో 2500 కేసుల పరిష్కారాన్ని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. వివిధ కారణాల వాళ్ళ కోర్ట్ కు రాలేని వారి కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కక్షిదారుల నుండి వివరాలు తీసుకుని, రాజీకి వారు సిద్ధపడితే కేసుల పరిష్కారం చేస్తామన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం నిమిత్తం 2795 ప్రీ లిటిగేషన్ కేసులను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాజీ మార్గం రాజమార్గమని, రాజీ కాదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలన్నారు.జిల్లా కోర్ట్ ఆవరణలోని జిల్లా న్యాయ సేవాసదన్‌లో శాశ్వత లోక్ అదాలత్ ఏర్పాటుచేయడం జరిగిందని, కోర్టుల పనిదినాలలో ఉదయం 10. 30 ని.ల నుండి సాయంత్రం 5 గంటలవరకు జరుగుతాయన్నారు. ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం. మాట్లాడుతూ కక్షిదారులు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అన్ని శాఖల సమన్వయంతో మహిళా దినోత్సవ వేడుకలు





## – 8వ తేదీ ప్రకాశం చౌక్ నుండి మహిళలచే భారీ ర్యాలీ

**భీమవరం,మేజర్‌న్యూస్ :** మహిళల ఆర్థిక సాధికారిత , భద్రతా, రక్షణ చర్యలు ఇనుమడించేలా అన్ని శాఖల సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగేలా శాఖలు వారీగా కేటాయించిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేటు వశిష్టకాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాట్లుపై సంబంధిత అధికారులు, పట్టణంలోని వివిధ కళాశాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలతో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుటకు శాఖలు వారీగా కేటాయించిన పనులు వేగవంతంగా చేసి పనులు పూర్తి చేయాలన్నారు. 8వ తేదీ శనివారం స్థానిక ప్రకాశం చౌక్ నుండి ఉదయం 6:30 గంటలకు సుమారు 600 మంది మహిళలు ఫ్యాన్సీ డ్రెస్‌తో భారీ ర్యాలీని ప్రారంభించటం జరుగుతుందని, ప్లే కార్డ్స్, స్లోగన్లతో ర్యాలీ ఎస్ ఆర్ నగర్ అల్లూరి సీతారామరాజు శృతివనంకు చేరుకుంటుం దన్నారు. అనంతరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల స్టాల్స్, మహిళలకు ఉపకరణాలు పంపిణీ,తదితర కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఐసిఐడియస్ అధికారి బి.సుజాతారాణి,డిఆర్డిఏ పిడి యం.యస్. యస్.వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణ శ్రీ, వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.బి. భానూనాయక్, జిల్లా లేబరు అధికారి ఏ.లక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి జి.గణపతిరావు, మున్సిపల్ కమీషనరు కె.రామచంద్రారెడ్డి, ఐబి పార్వతి, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి హెచ్.యన్.సి.శేఖర్, జిల్లా కలెక్టరేటు యం.సన్యాసిరావు, జిల్లా రైసు మిల్లర్సు అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీ రామరాజు,జిల్లా లైన్స్ క్లబ్ అధ్యక్షులు కృష్ణంరాజు, కె.వెంకటరాజు,పట్టణ వివిధ కళాశాలల ప్రతినిధులు రమేష్‌రాజు, మహేష్,రామరాజు,పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన పెంటపాడు మండలం స్థాయి నాయకుల సభలో పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ యువ నేత బొలిశెట్టి రాజేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజేష్ మాట్లాడుతూ పిఠాపురం వేదికగా మార్చ్14 న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ వేడుక సభ ను జయప్రదం చేయాలని కోరారు. క్రౌడ్ మేనేజ్మెంట్ సభ్యులు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక ప్రతి కార్యకర్త పాల్గొని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రతిపక్ష నేతలు నోటికి వచ్చినట్టు మాట్లాడితే మనమంతా సంయమనంగా సమాధానం చెప్పామని దాన్ని అలుసుగా తీసుకొని కొందరు రెచ్చిపోతున్నారన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో పేరా బత్తుల రాజశేఖర్ గెలిపించిన నియోజకవర్గంలో పార్టీని వెనకుండి నడిపిస్తున్న మన శాసనసభ్యులకి మండల రాజకీయ నాయకులందరికి కార్యకర్తలకి అయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి మధులత కొనగల్ల హరినాథ్, లక్ష్మారెడ్డి,శ్యామల సురేష్,నరావుల సంతోష్,అడబాల నారాయణ మూర్తి, పైబోయిన వెంకటరామయ్య, మైలవరపు రాజేంద్రప్రసాద్, నీలపాల దినేష్, చాపల రమేష్, అడ్డగర్ల సురేష్, జనసేన పార్టీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న మెగా జాబ్ మేళా



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం, లోటస్ హైస్కూల్లో ఈ నెల 9వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్ మేళా జరుగుతుందని జనసేన తాడేపల్లిగూడెం నియోజకవర్గ నాయకుడు బొలిశెట్టి రాజేష్ తెలిపారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరగనున్నదని, దాదాపు 60 కంపెనీలు పైగా ఈ జాబ్ మేళాలో రిక్రూట్మెంట్ నిర్వహిస్తాయని విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. వివిధ బ్యాంకులతో పాటు, సాఫ్ట్వేర్, ఐటి కంపెనీలు ఫార్మసీ తదితర సంస్థలలో ఉద్యోగాలకు ఈ జాబ్ మేళా మంచి వేదిక కాగలదన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ఇతర సాంకేతిక వృత్తి విద్య కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారందరూ అర్హులేనన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. అభ్యర్థుల కోసం నాలుగు బస్సులు ఏర్పాటు చేశామని వివరించారు గూడెం బస్టాండ్ సమీపము నుంచి బస్సులు లోటస్ స్కూల్‌కి జాబ్ మేళాకు బయలుదేరునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, గుండుమోగుల సురేష్ ,నల్లగంచి రాంబాబు ,నీలపాల దినేష్, పైబోయిన వెంకటరామయ్య, మైలవరపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో షిఫ్ట్ ఆపరేటర్ మృతి



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** మండలం గండిగూడెంలో విద్యుత్ షాక్ తో షిఫ్ట్ ఆపరేటర్ గండిబోయిన జాన్ (29) అనే యువకుడు మృతి చెందాడు. పామ్ ఆయిల్ తోటలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర లైన్ క్లియరెన్స్ తీసుకుని పని చేస్తుండగా పవర్ ఆన్ చేసిన మరొక షిఫ్ట్ ఆపరేటర్. ఒక్కసారిగా కరెంటు రావడంతో జాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గండిగూడెం నివాసిగా గుర్తించారు. అతడికి వివాహం అయి నెల కూడా కాలేదు అని వాపోతున్న బంధువులు. ఘటనా స్థలానికి చేరుకున్న విద్యుత్ అధికారులు,పోలీసులు.

# 8న 3వ డివిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగర కార్పొరేషన్ పరిధి 3వ డివిజన్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ తెలిపారు. గురువారం స్థానిక టిడిపి మూడవ డివిజన్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమతి బాలాజీ మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా ఈనెల 7వ తేదీ డివిజన్లో పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) దంపతులు పాల్గొంటారని పేర్కొన్నారు. వీరబత్తిన వనిత,షేక్ రిజ్వానా సుల్తానా బేగం,తుల్లు మల్లీ మణి,జాలా అరుణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా కాలవ పూడిక తీత పనులు





**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోనియర్రం శెట్టి వారి పాలెం ఆయకట్టుకు చెందిన రామన్నపాలెం బ్రాంచ్ లక్ష్మణే శ్వరం పంట కాలవ రైతులు స్వచ్ఛందంగా పూడికతీత పనులు, గుర్రపు డెక్క తొలగింపు చేపట్టారు. రామన్న పాలెం మెయిన్ కాలవ నుండి శేష అవతారం ఛానల్ వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు సంబంధిత రైతులు స్వచ్ఛందంగా పాల్గొని పనులు పూర్తి చేశారు.

దాల్వాసాగుకు సాగునీరు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చేస్తుందని ఎదురు చూడకుండా పనులు పూర్తిచేసిన రైతులను వైయస్ పాలెం సర్పంచ్ యర్రం శెట్టి నాగ ముత్యమాంబ, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వైయస్ బాబులు అభినందించారు. ప్రతి యాట ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుల తీవ్ర నష్టపోతున్నారని, దాల్వా సీజన్లో శివారు ప్రాంతాల వరకు సాగునీరు అందక కొన్ని పొలాలు పాడైపోతున్నాయన్నారు. రైతులు స్వచ్ఛందంగా కాలవ బాగు చేసుకోవడం వల్ల సాగునీరు ఇబ్బందులు తప్పుతాయని వారన్నారు. ఈ కాలవ శుభ్రం చేయటం వలన సుమారు 400 ఎకరములకు పంట నీరు సరఫరా జరుగుతుందని, వరిచేలు పొ ట్టదశలో ఉండడం వలన,ఈ భూమి చౌడు నే లలు అవుటవలన ఎక్కువ నీరు అవసరం అవుతుందన్నారు. ఈ భూములపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కోనప రెడ్డి సూర్యనారాయణ, తెలగం శెట్టి వాసు,నీటి సంఘం డైరెక్టర్ పశ్చిమల్ల సంజీవరావు, ఎర్రంశెట్టి శ్రీనివాస్,కోనరెడ్డి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు డ్రామాజూనియర్స్ సీజన్ 8 ఆడిషన్స్ మార్చి 9న, మన కాకినాడలో!

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పు డూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగు తున్నసక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామాజూనియర్స్ సీజన్ 8ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 7 సీజన్లనుపూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవు తోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్ 8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకుఅద్భుత అవకాశం అందిస్తోంది.4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీతెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకుబాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగాపాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్నపిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (మార్చి 9న) రోజు, వర్ణికఏసీ ఫంక్షన్ హాల్, కెనరాబ్యాంక్ ఎదురుగా,సుబ్బయ్య హోటల్ రోడ్,రమ్య హాస్పిటల్ జంక్షన్, కాకినాడ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9032581717 నెంబర్కి కాల్చేయవచ్చు.




# ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై

### – వైసిపి నేత బసవరాజు నగేష్‌రావు సంచలన ప్రకటన



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుదీర్ఘ కాలం పాటు పాత రావిచర్ల గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ముఖ్య అనుచరులు, స్నేహ రైడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ బసవరాజు నాగేశ్వరావు ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెబుతూ సంచలన ప్రకటన చేశారు. సుమారు 40 సంవత్సరాలపాటు ప్రజా సేవలో రాజకీయ జీవితం గడిపానని నగేష్ రావు గురువారం విలేకరులకు తెలిపారు. నూజివీడు జమిందార్ మాజీ మంత్రి ఎంఆర్ అప్పారావు, మాజీ శాసనసభ్యులు కోటగిరి హనుమంతరావు, మేక వెంకట ప్రతాప్ అప్పారావు నాయకత్వంలో మచ్చలేని నాయకుడిగా పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించానని చెప్పారు. అదేవిధంగా పాత రావిచెర్ల గ్రామ సర్పంచ్ గా సుదీర్ఘకాలం ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు, గ్రామానికి సేవలు అందించానని అన్నారు. దశాబ్దాల కాలం నుండి వికలాంగుల సేవలు, అనాధ బాలల ఆదరణ అందించడం జరిగిందని,.ఈరోజు నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ స్వచ్ఛంధ సంస్థ స్నేహా రైడ్స్ ద్వారా ఆపదలో ఉన్న పిల్లలతో, అనారోగ్యంతో బాధపడే పిల్లలతో పని చేయడానికి నిర్ణయం తీసుకున్నానని బసవరాజు నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఇప్పటివరకు నా రాజకీయ ప్రయాణంలో నన్ను ముందుండి నడిపించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు కు ఎల్లప్పుడూ కృతజ్ఞతుడినై ఉంటానని అన్నారు. రాజకీయంగా ఇప్పటివరకు సహకరించిన తన సహచరులకు, మిత్రులకు, అభిమానులకు ధన్యవాదములు తెలిపారు. అనాధ పిల్లల సేవా కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగిస్తానని బసవరాజు నాగేష్ రావు చెప్పారు.

## దోమల సమస్య పరిష్కారానికి చర్యలు : కమీషనర్ అంజయ్య



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణం లో దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. పలువార్డుల నుండి దోమలు, మంచి నీటి సమస్య డ్రైనేజి సమస్యపై ఫిర్యాదులు రావడంతో గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నిర్మూలనకు పాగింగ్ చేయవలసిందిగా అధికారుల నాదేశించారు. మంచి నీటి సమస్య డ్రైనేజి సమస్యా వెంటనే పరిష్కారం చెయ్యాలని, మరొకసారి ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్.పాత్రుడు సానిటరి మేస్త్రి కిషోర్ నరేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## ప్రమాద దుర్ఘటనపై ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పలనాయుడు దిగ్భ్రాంతి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నుండి అమలాపురం వెళు తున్న వెంకట రమణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దెందులూరు నియోజకవర్గం చొదిమెళ్ల బ్రిడ్జి వద్ద లారీని ఢీకొన్న దుర్ఘటన అత్యంత విషాదకరమని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబా లకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆయన పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమణ ట్రావెల్స్ డ్రైవర్ నిర్లక్ష్యం,కంట్రోల్‌లో లేని డ్రైవింగ్ చేస్తూ, చొదిమెళ్ళ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టి దాదాపు 20 మందికి పైగా క్షతగాత్రులు గాయాల పాలయ్యారని, నలుగురు మరణిం చారని.ఇంకా ఒకరిద్దరు సీరియస్ పరిస్థితుల్లో ఉన్నారని, ఇది చాలా బాధాకరం అన్నారు. ఆయన వెంట జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, పొలిమేర దాసు, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు,జనసేన రవి, ఇద్దుం చిరంజీవి, పెరుమాళ్ళ జనార్ధన్ రావు తదితరులు ఉన్నారు.

## అనుమతులు రాగానేఫెర్రీ వేలం : ఎంపీడీవో రాజు

**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలం పరిషత్ ఆధీనంలో గల మధవయిపాలెం ఫెర్రీకి జిల్లా ఉన్నతాధికారుల నుండి అనుమతులు రాగానే వేలం పాట నిర్వహిస్తామని ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముందుగానే పాట నిర్వహించాల్సి ఉన్నదని, ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉండటం వల్ల నిర్వహించ లేదన్నారు. ఇం తవరకు జిల్లా అధికారుల నుండి అనుమతులు రాలేదని ఆయన తెలిపారు. అధికారుల ఆదేశాలకు అనుగుణంగా వేలం నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.

# గీత కులాలకు కేటాయించిన మద్యం షాపులు లాటరీ ప్రక్రియ ప్రశాంతం

– 18 దరఖాస్తులకు 2 నెలలు ఫీజు రూ.95,83,333 జమ




**భీమవరం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పశ్చిమగోదావరి జిల్లాలో గీత కులాలకు కేటాయించిన మద్యం షాపులు కేటాయింపు పక్రియను అర్జీదారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేసినట్లు జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ సమావేశ మందిరంలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని గీత కులాలకు కేటాయించిన 18 మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను జిల్లా జాయింటు కలెక్టరు సమక్షంలో నిర్వహించడం జరిగింది. లాటరీ ప్రక్రియలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి టోకెన్ల ద్వారా స్వయంగా లాటరీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 18 మద్యం షాపుల కోసం మొత్తం 478 ధరఖాస్తులు దాఖలు అందాయని, ఈ రోజు లాటరీ ద్వారా 18 షాపులు కేటాయించడం జరిగిందని, రెండు నెలలు ఫీజు రూ 95,83,333 రుసుం జమ చేసి షాపులను కేటాయించడం జరుగుతుందన్నారు. శెట్టిబలిజ 10, గౌడ 5, గౌడ్ 2, శ్రీశయిన 1 షాపులను కేటాయించడం జరిగిందని తెలిపారు. మొత్తం 478 ధరఖాస్తులకుగాను రూ.9 కోట్ల 56 లక్షలు నాన్ రిఫండబుల్ క్రింద ప్రభుత్వానికి జమ అయ్యిందన్నారు.

భీమవరం స్టేషన్ పరిధిలోని 2 దుఖాణాలకు 90 ధరఖాస్తులు, తణుకు స్టేషన్ పరిధిలోని 5 దుఖాణాలకు 123 దరఖాస్తులు, తాడేపల్లిగూడెం స్టేషన్ పరిధిలోని 4 దుఖాణాలకు 124 దరఖాస్తులు, పాలకొల్లు స్టేషన్ పరిధిలోని 2 దుఖాణాలకు 54 ధరఖాస్తులు,నరసాపురం స్టేషన్ పరిధిలోని 3 దుఖాణాలకు 74 ధరఖాస్తులు, ఆకివీడు స్టేషన్ పరిధిలోని 2 దుకాణాలకు 13 ధరఖాస్తులు అందాయన్నారు. లాటరీ నిర్వహణ ప్రక్రియలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంటు కమీషనరు కె.వి.నాగప్రభు కుమార్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంటు డా. ఆర్.ఎస్ కుమారేశ్వరన్, సహాయ ఎక్సైజ్ అధికారి ఆర్.వి. ప్రసాదు రెడ్డి, ఎక్సైజ్ శాఖ, పోలీసు అధికారులు, సిబ్బంది, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ జగదంబ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి

– పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** శ్రీశ్రీ జగదంబ అమ్మవారి 68 వ వార్షికోత్సవ ఉత్సవాలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. తొలిత ఆలయానికి విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కు, గద్దమణుగు రవికుమార్ కు ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఆరు రోజులపాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గ్రామస్తులు పెద్దల సహకారంతో ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఉత్సవాలను కుటుంబ సమేతంగా తిలకించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలలో పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ నిరంతరం పనిచేస్తాయని ప్రజల సంక్షేమార్థం వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు సాయి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, సరిపల్లి సత్యనారాయణ రాజు, ఆలయ కమిటీ సభ్యులు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బివిఆర్ కళా కేంద్రంలో ఘనంగా త్యాగరాజ 84వ ఆరాధనోత్సవాలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం బివిఆర్ కళాకేంద్రంలో త్యాగరాజ 84వ ఆరాధనోత్సవాల్లో భాగంగా శ్రీ త్యాగరాజ గాన సభ ఆధ్వర్యంలో ఐదవ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో వల్లూరి సరస్వతి, వి.వి.బి.వి విజయలక్ష్మి దుర్గ సంగీత కచేరీ చేశారు. వైలన్ పై భాగవతుల సీతాపతి రావు (హైదరాబాద్), బులుసు రవికుమార్ (హైదరాబాద్) సహకారం అందించారు. బివిఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకులు, శ్రీ త్యాగరాజ గాన సభ గౌరవాధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, అధ్యక్ష, కార్యదర్శులు గరికిపాటి బాపయ్య శర్మ, సరస్వతుల హనుమంతరావు, బిజెపి నాయకులు కర్రి ప్రభాకర బాలాజీ, తెలుగు సాహితీ సమాఖ్య మాజీ అధ్యక్షులు కొపల్లె శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు యద్దనపూడి సుబ్బారావు, పట్టణ ప్రముఖుడు లింగంపల్లి గాంధీ, బివిఆర్ కళాకేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి.టి. వెంకన్న, సభ్యులు అడ్డగర్ల వెంకటేశ్వరరావు, ప్రకాష్ , సత్యనారాయణ పాల్గొన్నారు.

# పిఠాపురంలో జరిగే జనసేన సభ విజయవంతం చేయండి







– ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త అప్పలనాయుడు

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జనసేన అధ్యక్షులు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి 12 సంవత్సరాలు తరువాత ఈ నెల 14వ తేదీన పిఠాపురంలోని చిత్రాడలో జరగబోయే ఈ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవానికి జనసేన పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త వేడుకల్లో పాల్గొనే విధంగా పార్టీ ఏర్పాటు చేయబడిందని, జన చైతన్యమే జనసేన ఆశయమనీ, దగాపడ్డ పేదల పక్షాన నిలిచి, వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు.. గురువారం జంగారెడ్డిగూడెంలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల నాయకులతో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో దండమూడి కళ్యాణ మండపం హాలు నందు నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రెడ్డి అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి,గన్నవరం సమన్వయకర్త కరాటం సాయి, అధికార ప్రతినిధి గద్దమణుగు రవి కుమార్,చింతలపూడి జనసేన ఇంచార్జీ మేకా ఈశ్వరయ్య హాజరయ్యారు.. పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసి మరోసారి జనసేన పార్టీ శక్తిని దేశానికి చాటుదామని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో చింతలపూడి నాయకులు చీదరాల మధుబాబు,తూము విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం,ఉమా మహేశ్వరి,భారీ సంఖ్యలో నియోజకవర్గాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అన్నివేళలా అండగా ఉంటా

– సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే బాలరాజు వెల్లడి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** అనారోగ్యాల పాలై ఆసుపత్రుల్లో ఖర్చు చేసి అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పంపిణీ చేశారు.

గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు పోలవరం శాసనసభ్యులు బాలరాజు సిఫార్సు మేరకు లబ్ధిదారులకు సుమారు రూ.11.38 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు జనసేన పార్టీ మండల అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని కోరగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిలీఫ్ ఫండ్ ను రిలీజ్ చేయడంతో వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.తమ సిఫారసు మేరకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత గా ఇప్పటివరకు తమ నియోజకవర్గంలో 70 మందికి చెక్కులు అందించడం జరిగిందని ప్రకటించారు. అడిగిన వెంటనే మంజూరు చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నమనేని మధు, దాసరి శేషు, అడప నాగరాజు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు ప్రాణాలకు ముప్పుతెస్తే ఎలా?



**ఏలూరు,మేజర్ న్యూస్ :** చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులకు ప్రాణాలకు ముప్పుతెచ్చే హక్కులేదని తప్పు చేసినవారిని న్యాయస్థానం ముందు నిలబెట్టి శిక్షించాలని సిపిఎం ఏలూరు జిల్లాకార్యదర్శి ఎ.రవి అన్నారు. తమ బిడ్డను పోలీసులే చంపేశారంటూ ఏలూరులోని తంగేళ్లమూడిలో నివాసముంటున్న యశ్వంత్ అనే అతని కుటుంబసభ్యుల పోలీసులపై ఆరోపణ చేస్తున్నారని తెలిపారు. ఒకవేళ యశ్వంత్ మృతికి పోలీసులే కారణమైతే అది చాలా బాధాకరమని పోలీస్ ఉన్నతాధికారులు ఈఘటనపై సమగ్రవిచారణ జరిపించి అందుకు కారకులైన పోలీస్ సిబ్బందిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బంగారు యశ్వంత్ అనే యువకుడు అనుమానాస్ప దస్తితిలో మృతి చెందడం, ఏలూరు సిసిఎస్ పోలీసులువల్లే తమ కుమారుడు మృతిచెందాడని ఆరోపిస్తూ జిల్లా ప్రభుత్వఆస్పత్రి వద్ద బంధువులు ఆందోళనచేయడం సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవడంపై ఆయనపై విధంగా స్పందించారు.

ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో మృతుడు యశ్వంత్‌ను గత మూడురోజుల క్రితం అదుపులోకి తీసుకున్న సిసిఎస్ పోలీసులు కాళ్లకు,చేతులకు సంకెళ్లు వేసి సిసిఎస్ పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని బాధిత బంధువులు ఆరోపిస్తున్నారన్నారు. పోలీసులు దాడి చేయడంవల్లే తన కుమారుడు మృతిచెందాడని తల్లి రోదించడం వంటి దృశ్యాలు బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.